
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ మంగళవారం20-10- 2026 సంపుటి : 6 సంచిక : 247 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

యెమెన్ ట్రైనింగ్ క్యాంప్‌పై హౌతీల దాడి..


2లో

- ప్రభుత్వ భద్రతా బలగాల శిక్షణ శిబిరంపై దాడి
- ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ రెబెల్స్
- హౌతీల ఆధీనంలో ఉన్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం

ఎల్‌నినో సంక్షోభం ప్రకృతి వైపరిత్యం కాదు..

- తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు,
- కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతే..
- 23 ప్రశ్నలతో దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ
- ఎల్‌నినో, కరువు పరిస్థితులపై వాతావరణ శాఖ ఏప్రిల్‌లోనే హెచ్చరించి


2లో

నెట్ జీరో క్యాంప్‌సగా ఎన్ఐయూఎం ప్రాంగణం



హైదరాబాద్, **అభ్యుదయం** పట్టణపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ సమస్యల పరిష్కారంలో పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ భారత ఫ్యూచర్ సిటీలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్(ఎన్ఐయూఎం) నూతన ప్రాంగణాన్ని నిర్మించనున్నారు. సుమారు రూ.200 కోట్లు ఇందుకు వెచ్చిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 20 ఎకరాల భూమిని కేటాయించింది. 2028 జూన్ 2 నాటికి భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. 2009లో జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ కింద ఈ సంస్థ భవనానికి కేంద్ర ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించింది. ప్రస్తుత ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో 20 ఎకరాలు కేటాయించడంతో నూతన ప్రాంగణ నిర్మాణానికి మార్గం సుగమం అయిందని పురపాలక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

మిగతా 2లో

సీఎం రేవంత్‌తో మధు యాష్కీ భేటీ



22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయండి

-టీడీపీ దాడులతో నామినేషన్లు వేయలేకపోయాం

-ఈసీకి వైసీపీ వినతి



అమరావతి,**అభ్యుదయం**

రాష్ట్రంలోని 22 పట్టణ స్థానిక సంస్థల్లో కొత్తగా నామినేషన్లు స్వీకరించాలని లేదా ఎన్నికలను వాయిదా వేయాలని వైసీపీ సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) కోరింది. అధికార టీడీపీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ నేతల బృందం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి ఫిర్యాదు చేసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు,

మిగతా 2లో



ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి

గవర్నర్, సీఎం దసరా శుభాకాంక్షలు

హైదరాబాద్,**అభ్యుదయం**

: రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని.. ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని వేర్వేరు ప్రకటనల్లో ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో ధైర్యం, ధర్మ నిష్ఠ, సత్ప్రవర్తన, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని గవర్నర్ ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని.. పండుగ సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు చేయడం, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకోవడం ప్రత్యేక సంప్రదాయమని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ కూడా వేర్వేరు ప్రకటనల్లో దసరా శుభాకాంక్షలు తెలిపారు.



పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

- కేసీఆర్ హయాంలో రూ.8వేల నుంచి 16,600 చేశాం
- ఇతర విభాగాలకూ గ్రూప్ విధానం అమలుచేయాలి
- కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తా
- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు స్పష్టం

సిద్దిపేట కార్మికులతో కలిసి అల్పాహారం, ఆత్మీయ పలుకరింపు

- దసరా పండుగ సందర్భంగా చీరలు, డ్రెస్‌లు అందజేసి శుభాకాంక్షలు



సిద్దిపేట, **అభ్యుదయం**

: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లయినా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు జీతాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నా వారి జీతాలు మాత్రం పెరుగక ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు, రవాణా ఖర్చులతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే కార్మి కుల జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇతర మున్సిపల్ విభాగాల కార్మికులకూ గ్రూపు వి

మిగతా 2లో



జియో ఐపీవోకు చరిత్రలోనే రికార్డు స్థాయి స్పందన..

- యాంకర్ బుక్‌లో రూ.2.5 లక్షల కోట్ల బిడ్లు!
- భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డు!
- ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం.

2లో

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల

అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14 వ తేది ఎన్నికల షెడ్యూల్‌లో ప్రకటించిన విధముగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజా పరిషత్‌ల పరిధిలో 659 జెడ్పీటీసీ స్థానాలకు, 659 మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 663 జెడ్పీటీసీ స్థానాల్లో నాలుగు, 9,858 ఎంపీటీసీ స్థానాల్లో 29 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు.

ఎన్నికల ముఖ్య వివరాలు:

రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సుమారు 2.81 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో సుమారు 1.38 కోట్ల మంది పురుషులు, 1.42 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ప్రజా పరిషత్‌లకు 28 మంది రిటర్నింగ్ అధికారులు, 659 మండల ప్రజా పరిషత్‌లకు 687 మంది రిటర్నింగ్ అధికారులు, అదనంగా 1,374 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించనున్నారు.పోలింగ్ నిర్వహణ కోసం మొత్తం 35,333 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,41,332 మంది ఇతర పోలింగ్ అధికారుల సేవలను వినియోగించుకోనున్నారు.

పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు:

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 35,333 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో 9,966 సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 9,186 అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 16,181 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు.

అభ్యర్థుల డిపాజిట్, ఎన్నికల వ్యయ పరిమితి:

ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ మొత్తం రూ.1,500 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.3,000గా నిర్ణయించారు. జెడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ రూ.3,000 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.6,000గా నిర్ణయించారు.

ఎన్నికల వ్యయ పరిమితి:

ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రిజర్వేషన్లు, ఇతర వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.

నామినేషన్ కేంద్రాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

నామినేషన్ కేంద్రాల వద్ద చోటుచేసుకున్న ఘటనలపై సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొన్ని నామినేషన్ కేంద్రాల వద్ద చిన్నపాటి ఘర్షణలు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడంతో మైదుకూరు మునిసిపాలిటి లోని కొన్ని వార్డులలో నామినేషన్ పత్రాలు చినిగిపోయినట్లు జిల్లా కలెక్టర్, కడప నివేదిక సమర్పించారు.

22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయండి

నారాయణమూర్తి తదితరులు కమిషనర్‌ను కలిసి దాడులకు సంబంధించిన వీడియో ఆధారాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను, మూడు వినతిపత్రాలను సమర్పించారు. అనంతరం అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలు తమ నామినేషన్ పత్రాలను చించివేశారని, కొన్నిచోట్ల పోలీసులు వారికి సహకరించగా, మరికొన్ని ప్రాంతాల్లో పోలీసులే స్వయంగా పత్రాలను లాక్కున్నారని ఆరోపించారు.ఈ 22 పురపాలక సంఘాల్లో మొత్తం 809 వార్డులు/డివిజన్లు ఉండగా, కేవలం 321 చోట్ల మాత్రమే తమ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగలిగారని వైసీపీ వివరించింది. మిగిలిన 488 చోట్ల తమ పార్టీ తరఫున అభ్యర్థులే లేకుండా చేశారని, 8 మున్సిపల్ చైర్మన్ పదవులకు కూడా నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని తెలిపింది. మైదుకూరులో 19 నామినేషన్ పత్రాలను చించివేసిన నేపథ్యంలో ఎన్నికల సంఘం అక్కడ ఎన్నికలను వాయిదా వేసిందని, అదే తరహా చర్యలు ఈ 22 ప్రాంతాల్లోనూ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎంపీలు మిథున్ రెడ్డి, గురుమూర్తి, అవినాశ్ రెడ్డిపై జరిగిన దాడులను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆత్మకూరు, కనిగిరిలో స్ట్రూటినీ కేంద్రాల్లోనే నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. ప్రొద్దుటూరు, కుప్పంలో వైసీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయని, కుప్పంలో చైర్మన్ అభ్యర్థి విజయ్ కుమార్ అపహరణకు గురయ్యారని, ఆయన ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అపహరణకు గురైన అభ్యర్థులను వెంటనే కాపాడి, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు.

సీసీటీవీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్న హైకోర్టు ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని, హింసకు పాల్పడిన టీడీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని, వారికి సహకరించిన అధికారులను ఎన్నికల విధుల నుంచి తక్షణమే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ బీసీ సర్టిఫికెట్ల అంశాన్ని నిబంధనల ప్రకారం,

ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పరిశీలించాలని కోరారు. ఏకగ్రీవాలను ప్రకటించే ముందు బాధితులైన తమ అభ్యర్థులకు మరోసారి అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో రాజ్యమేలుతున్న స్టేట్ టెర్రరిజం

నామినేషన్ పత్రాలు చించివేసి అక్రమంగా తిరస్కరించడం వంటి దుర్మార్గాలకు తెగబడ్డారని ఆరోపించారు. ఇంతటి అరాచకం సృష్టిస్తూ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు గంటల తరబడి ప్రెస్ మీట్లు పెట్టి, ఏమీ తెలియనట్లు నీతి వాక్యాలు వల్లెవేస్తూ, తాము చేసిన పాపాలను వైయస్సార్‌సీపీపై నెట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన సజ్జల ఆక్షేపించారు.

ఎన్నికలంటే ఇంత భయమెందుకు?:

ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ వేయడమే నేరమన్నట్లుగా చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అసలు ఇంత పక్షపాతంగా జరుగుతున్న తతంగానికి ఎన్నికలు అని పేరు పెట్టడం ఎందుకు? ప్రజల్లో మీకు ఆదరణ ఉంటే, అభివృద్ధి చేసి ఉంటే నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించి ప్రజల ఆశీర్వాదం పొందాలి. సాధారణ ఎన్నికలు వచ్చేది మరో రెండేళ్ల తర్వాత మాత్రమే, అయినా ఎన్నికలంటే చంద్రబాబుకు ఎందుకింత భయం? ప్రజల తీర్పుకు భయపడే పాలకులే ఎన్నికల్లో పోటీని అడ్డుకుంటారు. నామినేషన్ కేంద్రాల్లో టీడీపీ మూకలకు యథేచ్ఛగా ప్రవేశం కల్పిస్తూ, వైయస్సార్‌సీపీ అభ్యర్థులకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం చంద్రబాబు పాలనలో సీఎంఓలో ఒక విభాగంలా మారిపోయింది.

పోలీసులే టీడీపీ మూకలకు రక్షణ కవచం:

అభ్యర్థులను రక్షించాల్సిన పోలీసులే టీడీపీ గూండాలకు రక్షణ కవచంగా నిలబడి సహకరిస్తున్నారు. ప్రొద్దుటూరులో మా చైర్మన్ అభ్యర్థిని భద్రంగా తీసుకెళ్లి స్ట్రూటినీ చేయిస్తామని నమ్మబలికిన పోలీసులే గేటు లోపలికి తీసుకెళ్లి టీడీపీ మూకలకు అప్పగించారు. పోలీసుల సమక్షంలోనే మా అభ్యర్థిపై దాడి చేసి, చొక్కా చించి, మెడలోని బంగారు గొలుసు లాక్కున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసాద్ రెడ్డితో ఎస్పీ హామీ ఇచ్చారని ఒప్పించి మరీ తీసుకెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టారు. ఈ దాడులకు నిరసన తెలిపిన మా శ్రేణులపై తిరిగి పోలీసులే లాఠీచార్జ్ చేశారు.

యెమెన్ ట్రైనింగ్ క్యాంప్‌పై హౌతీల దాడి.. 53 మంది మృతి

యెమెన్‌లోని షబ్వా ప్రావిన్స్‌లో హౌతీలు సోమవారం భీకర దాడి చేశారు. ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ రెబెల్స్.. ప్రభుత్వ భద్రతా బలగాల శిక్షణ శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 53 మంది మరణించగా, 200 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు.యెమెన్, యెమెన్‌లోని షబ్వా ప్రావిన్స్‌లో హౌతీలు సోమవారం భీకర దాడి చేశారు. ఇరాన్ మద్దతున్న హౌతీ రెబెల్స్.. ప్రభుత్వ భద్రతా బలగాల శిక్షణ శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 53 మంది మరణించగా, 200 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు. శిక్షణ కార్యక్రమం జరుగుతున్న సమయంలో హౌతీలు తమ భద్రతా దళాలపై మూడు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించారని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

కాగా.. యెమెన్ ట్రైనింగ్ క్యాంపును లక్ష్యంగా చేసుకుని దాడి చేశామని హౌతీ మిలిటరీ ప్రతినిధి యహ్యా సరీ ఎక్స్‌లో తెలిపారు. ఆ శిక్షణ శిబిరాన్ని సౌదీ బలగాలు నడుపుతున్నాయని ఆయన చెప్పారు. అయితే, సరీ కామెంట్లపై సౌదీ అధికారులు స్పందించలేదు. హౌతీల ఆధీనంలో ఉన్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వ బలగాలు ఈనెల నుంచి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. కాగా.. గత నెలలో బాబ్ ఎల్ మండెబ్ జలసంధిని హౌతీలు దాటడంతో హూతీలకు, సౌదీల నేతృత్వంలోని కూటమి మద్దతు ఉన్న అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వానికి మధ్య భీకరంగా పోరు జరుగుతోంది.

సీఎం రేవంత్‌తో మధు యాష్కీ భేటీ

ఇటీవల ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుయాష్కీగౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని ఎంసీహెచ్చార్డీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుయాష్కీగౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని ఎంసీహెచ్చార్డీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుయాష్కీకి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తదితర అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్న అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైంది. అలాగే ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని సీఎం మధుయాష్కీకి హామీనిచ్చారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

ధానాన్ని వర్తింపజేయాలని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తానని స్పష్టంచేశారు. దసరా పండుగను పురస్కరించుకొని సోమవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో హరీశ్‌రావు ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి టిఫిన్ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన సొంత ఖర్చులతో మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు ప్యాంట్లు, షర్టులు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు చేస్తున్న సేవకు తన వంతుగా గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్ట వివరించారు. పట్టణం పరిశుభ్రంగా కనిపించడం వెనుక వారి కష్టం, త్యాగం, నిరంతర శ్రమ దాగి ఉన్నాయని చెప్పారు.

కాంగ్రెస్ హయాంలో ఎప్పుడూ కష్టాలే

కాంగ్రెస్ పాలనలో కార్మికులకు ఎప్పుడూ కష్టాలేనని హరీశ్‌రావు విమర్శించారు. నాటి రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో పారిశుద్ధ్య కార్మికులకు మూడు, ఐదు, ఆరు నెలలపాటు జీతాలు అందని పరిస్థితులు ఉండేవని దుయ్యబట్టారు. వేతనాల కోసం కార్మికులు ఎర్రజెండాలు పట్టుకొని ఆర్డీవో కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేయాల్సి వచ్చేదని ఆయన గుర్తుచేశారు. అప్పట్లో ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనం రూ.8,300 మాత్రమే ఉండేదని, కాంట్రాక్టర్ల ప్రమేయంతో జీతాలు సకాలంలో అందడంలోనూ ఇబ్బందులు ఎదురయ్యేవని పేరొన్నారు. అసెంబ్లీలో కార్మికుల గొంతుకగా నిలుస్తాంపారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపు, ఇతర మున్సిపల్ విభాగాలకు గ్రూపు విధానం విస్తరణ, ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిషారం వంటి అంశాలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

రోడ్డు తవ్వేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు

100 మీటర్ల మేర ట్రాక్టర్‌తో దున్నేశారని, గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు అధికారులు వివరించారు. సాయంత్రంలోపు అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యులపై తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు సౌకర్యం కలిగించే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని, పల్లెపండుగ రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ధనంతో నిర్మించిన రహదారిని ధ్వంసం చేయడం అనేది దుర్మార్గపు చర్య అనీ, ఆ చర్యలకి పాల్పడ్డ నాయకులు, వారి వెనుక ఉన్నవారినీ కూడా చట్టం ముందు నిలబెట్టాలని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం ఇచ్చే మౌలిక సదుపాయాలుకి ఎవరు నష్టం చేశారో వారి నిజ స్వరూపం అందరికీ తెలియచేయాలి అన్నారు. అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ని వర్తింపజేసి జరిగిన నష్టాన్ని వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

ఎల్‌నినో సంక్షోభం ప్రకృతి వైపరీత్యం కాదు..



తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు, ఎల్‌నినో పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపా లనా వైఫల్యం, నేరపూరిత నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన మానవ తప్పిదమేనని మండిపడ్డారు.ఎల్‌నినో, కరువు పరిస్థితులపై వాతావరణ శాఖ ఏప్రిల్‌లోనే హెచ్చరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు నిద్రపోయిందని దాసోజు శ్రవణ్ విమర్శించారు. వర్షాకాలం ముగిసి పంటలు ఎండిపోయాక జీవో నెం.1523 ద్వారా కేబినెట్ సబ్ కమిటీని వేయడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేస్తూ 1,000 టీఎంసీలకు పైగా ప్రాణహిత వరద నీటిని సముద్రం పాలు చేశారని ఆరోపించారు. విద్యుత్ డిమాండ్‌ను సరిగ్గా అంచనా వేయలేక రోజుకు రూ. 42.92 కోట్ల ప్రజాధనాన్ని అధిక రేట్లకు కొనుగోలు చేస్తూ తగలేశారని అన్నారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వం ముందు ఐదు కీలక డిమాండ్లను ఉంచారు. సబ్-కమిటీకి 15 రోజుల గడువు విధించి తగిన నిధులు సమకూర్చాలని, కరవు పరిస్థితులపై చర్చించేందుకు వెంటనే ఉభయ సభల ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రూ. 20,000 కోట్ల అత్యవసర సప్లిమెంటరీ బడ్జెట్‌ను ఆమోదించాలని కోరారు. అలాగే కరవు ఖర్చులు, నీటి వృథా, విద్యుత్ కొనుగోళ్లపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు, పంట నష్టపోయిన ప్రతి రైతుకూ, కౌలు రైతులకూ తక్షణమే ఎకరాలవారీగా పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

జియో ఐపీవోకు చరిత్రలోనే రికార్డు స్థాయి స్పందన..

రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) పబ్లిక్ ఇష్యూకు అంతర్జాతీయ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన లభించింది. ఐపీఓకు ముందు నిర్వహించిన యాంకర్ బుక్‌లో సుమారు రూ.2.5 లక్షల కోట్ల విలువైన బిడ్లు వచ్చినట్లు పలు నివేదికలు వెల్లడించాయి. భారత క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో ఒక ఐపీవో యాంకర్ బుక్‌కు ఈ స్థాయిలో డిమాండ్ రావడం ఇదే తొలిసారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

మొత్తం రూ.30,213 కోట్ల సమీకరణ లక్ష్యంలో భాగంగా యాంకర్ బుక్ ద్వారా రూ.8,110 కోట్ల విలువైన షేర్లను కేటాయించేందుకు ఉంచగా.. వాటి కోసం వచ్చిన బిడ్లు అందుబాటులో ఉన్న మొత్తానికి 30 రెట్లకుపైగా ఉన్నట్లు సమాచారం. జియో యాంకర్ బుక్‌లో ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం. బ్లాక్‌రాక్, క్యాపిటల్ గ్రూప్, ఫిడెలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, టీ. రో ప్రైస్, ప్రోడర్స్, జేపీ మోర్గాన్ అసెట్ మేనేజ్‌మెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఇన్వెస్కో, జానస్ హెండర్సన్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (క్యూఐఏ), నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంక్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కూడా ఆసక్తి చూపినట్లు సమాచారం.

నెట్ జీరో క్యాంప్‌సగాఎన్ఐయూఎం ప్రాంగణం

నెట్ జీరో క్యాంపస్

సహజ వనరులకు ప్రాధాన్యత ఇస్తూ నెట్ జీరో క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నారు. సంజయ్ పూరి ఆర్కిటెక్ట్స్ ఈ ప్రాంగణానికి రూపకల్పన చేసింది. సహజ భూ స్వరూపానికి అనుగుణంగా భవనాలు నిర్మించనున్నారు. మూడింట రెండొంతుల భూమిని పచ్చదనం కోసం కేటాయిస్తారు. సౌర విద్యుత్తు, వర్షపు నీటి సంరక్షణ, నీటి నిల్వ జలాశయం, శుద్ధి చేసిన మురుగునీటి పునర్ వినియోగం ఏర్పాట్లు ఉంటాయి. పునర్ వినియోగ నిర్మాణ వ్యర్థాలు 80 శాతం వినియోగిస్తారు. మట్టి గుమ్మటాలు, జాలీ తెరలు, విశాలమైన పైకప్పు, సహజ గాలి ప్రసరణ ఉండే కిటీకీల నిర్మాణాలు ద్వారా భవనం చల్లగా ఉంచేలా రూపకల్పన చేశారు.

అమెరికా భవిష్యత్తు అధ్యక్షుడు మాకు వ్యతిరేకం కావచ్చు: నెతన్యాహు




ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు షాకింగ్ కామెంట్లు చేశారు. అమెరికా భవిష్యత్తు అధ్యక్షుడు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకం కావచ్చని ఆయన పేర్కొన్నారు. అమెరికాకు భవిష్యత్తులో కాబోయే అధ్యక్షుడు తమపై మిలిటరీ ఆంక్షలు విధించవచ్చని, అంతేకాకుండా ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఉన్న ఆంక్షలకు కూడా మద్దతు తెలపవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భారత్‌తో పాటు ల్యాటిన్ అమెరికా దేశాలతో సంబంధాలు మరింత మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని నెతన్యాహు పేర్కొన్నట్లు 'ద జెరూసలెం పోస్ట్, 'వైనెట్ న్యూస్' తెలిపాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీకాలం ముగిసే వరకూ ఇజ్రాయెల్‌ను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని నెతన్యాహు అన్నారు. అలాగే ఇండియాతో పాటు ల్యాటిన్ అమెరికా దేశాలతోనూ ఇజ్రాయెల్ సంబంధాలు మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.'ట్రంప్ పదవీకాలం ఇంకో రెండేళ్లు మాత్రమే ఉంది. తర్వాత అమెరికాకు కొత్త ప్రెసిడెంట్ వస్తారు. అది పురుషుడు లేదా మహిళ కావచ్చు. కొత్త ప్రెసిడెంట్ మాకు వ్యతిరేకంగా ఉండవచ్చు. అలాంటి పరిస్థితుల్లో అమెరికాతో ఇజ్రాయెల్ తన సంబంధాలను ఎలా కొనసాగిస్తుంది?' అని నెతన్యాహు వ్యాఖ్యానించారు. కాగా.. గాజాలో హమాస్‌తో పాటు లెబనాన్, ఇరాన్‌లో హెజ్బొల్లాపై ఇజ్రాయెల్ యుద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి.

మరోవైపు ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ యుద్ధ నేరాలపై దర్యాప్తు చేయాలని అమెరికా డెమోక్రటిక్ పార్టీతో పాటు సెనేటర్లు డిమాండ్ చేశారు.

ఏపీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల..

- నవంబర్ 3న పోలింగ్



ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 659 జెడ్పీటీసీ, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సోమవారం ప్రకటించారు. మొత్తం 10,488 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుండగా, నవంబర్ 3న పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబర్ 5న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులపై కూడా ఎస్ఈసీ పరిమితులు విధించింది. ఎంపీటీసీ అభ్యర్థులు గరిష్ఠంగా రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులు రూ.8 లక్షల వరకు ఖర్చు చేయవచ్చని తెలిపింది. ఎన్నికల నిర్వహణ కోసం జెడ్పీటీసీ స్థానాలకు 28 మంది రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓలు), ఎంపీటీసీ స్థానాలకు 687 మంది ఆర్ఓలను నియమించినట్లు వెల్లడించింది.

అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ

ఎన్నికల నోటీసు జారీతోపాటు ఓటర్ల జాబితాను అక్టోబర్ 21న ప్రదర్శించనున్నారు. అదే రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. నామినేషన్లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 23 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఇచ్చారు. అభ్యర్థులకు నామినేషన్ల దాఖలుకు మూడు రోజుల సమయం కల్పించారు.అక్టోబర్ 24న ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అభ్యంతరాలు, అప్పీళ్లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 25 సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఉంటుంది. ఎంపీటీసీ నామినేషన్లకు సంబంధించిన అప్పీళ్లను రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) వద్ద, జెడ్పీటీసీ నామినేషన్ల అప్పీళ్లను జిల్లా కలెక్టర్ పరిధిలో దాఖలు చేయాలి. అక్టోబర్ 26న అప్పీళ్లను పరిష్కరిస్తారు.

అక్టోబర్ 27న అభ్యర్థుల తుది జాబితా

నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 27 మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంటుంది. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు.

నవంబర్ 3న పోలింగ్.. 5న ఫలితాలు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 3న నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. అవసరమైన ప్రాంతాల్లో నవంబర్ 4న రీపోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ కూడా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది.నవంబర్ 5న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరనుంది.

ఓఐసీ తీర్మానాలను తీవ్రంగా ఖండించిన భారత్



ఇరాక్‌లోని బాగ్దాద్‌లో జరిగిన ఇస్లామిక్ సహకార సంస్థ (ఓఐసీ) విదేశీ మంత్రుల మండలి సమావేశంలో జమ్మూ కశ్మీర్‌పై ఆమోదించిన తీర్మానాన్ని భారత్ తీవ్రంగా తిరస్కరించింది. పాకిస్థాన్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఓఐసీ వేదికను దుర్వినియోగం చేస్తోందని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (వీజూా) స్పష్టం చేసింది. ఐఓసీ సంస్థ ద్వారా చేస్తోన్న ప్రకటనలు దురుద్దేశపూరితంగా, పక్షపాత ధోరణితో, పూర్తిగా అవాస్తవంగా ఉన్నాయని కేంద్ర ఎంఈఏ పేర్కొంది.భారత అంతర్గత విషయాలపై మాట్లాడే ఎలాంటి అర్హత ఓఐసీకి లేదని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తేల్చిచెప్పింది. జమ్మూ కశ్మీర్, లడఖ్‌లు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమని, రాజకీయ ప్రేరేపిత ప్రచారాలతో ఈ వాస్తవాన్ని మార్చలేమని స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, పర్యాటకం, కనెక్టివిటీ పెరిగి అపూర్వమైన ఆర్థిక వృద్ధి నమోదవుతోందని గుర్తుచేసింది. మరోవైపు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో (పీవోకే) పాక్ ప్రభుత్వం పౌరులపై అణచివేత ధోరణి అవలంబిస్తోందని ఎంఈఏ వెల్లడించింది. మహిళలు, పిల్లలని కూడా చూడకుండా హింసకు పాల్పడుతూ ప్రాణాలు తీస్తోందని భారత్ మండిపడింది. మీడియాపై ఆంక్షలు విధించి ఈ అక్రమాలను ఎంత కప్పిపుచ్చాలని చూసినా వాస్తవాలు దాగిపోవని పేర్కొంది. పాకిస్థాన్ తన అక్రమ ఆక్రమణలో ఉన్న భూభాగాలను ఖాళీ చేయడం, సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వకుండా ఉండటమే కశ్మీర్‌కు సంబంధించి ఇక మిగిలిన ఏకైక కర్తవ్యమని భారత్ స్పష్టం చేసింది.

మహేశ్ కుమార్ గౌడ్, పొంగులేటి, గడ్డం వంశీకృష్ణకు బీఆర్ఎస్ లీగల్ సెల్ నోటీసులు



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్ఠను దెబ్బతీసేలా, కొండపోచమ్మ సాగర్ నీటిని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణలకు బీఆర్ఎస్ లీగల్ సెల్ నోటీసులు జారీ చేసింది.బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ ఈ నోటీసులు పంపించారు. ఇదే అంశంపై ఇప్పటికే వెలుగు దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్న ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు పంపించారు. తమ సోషల్ మీడియా ఖాతాల్లో చేసిన సంబంధిత పోస్టులను తక్షణమే బేషరతుగా తొలగించి, తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ డిమాండ్ చేసింది.తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని, నోటీసులకు స్పందించని పక్షంలో పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేసింది.

అమెరికా భావి అధ్యక్షుడు మనకు శత్రువు కావచ్చు..

భవిష్యత్ అమెరికా అధ్యక్షుడు ఇజ్రాయెల్ కు శుత్రువు కావచ్చునని ఆ దేశ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు (దీవఅయిఖఎఅఅ చీమ్ఖఅఖష్ట్రబ) వ్యాఖ్యానించారు. ఈ తరుణంలో భారత్ వంటి బలమైన దేశాలతో పొత్తు పెట్టుకోవాలని నెతన్యాహు తన అధికారులకు పిలుపునిచ్చారు. స్థానిక మీడియా కథనాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. అక్టోబర్ 27న ఇజ్రాయెల్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో నెతన్యాహు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.మీడియా కథనాల ప్రకారం.. మరో రెండేళ్లలో ఇజ్రాయెల్ పట్ల శత్రుభావంతో ఉండే వ్యక్తి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టవచ్చునని, వారు పురుషుడు లేదా మహిళ ఎవరైనా కావచ్చునని, మీరు దానిని ఎలా ఎదుర్కొంటారు..? అని అధికారులను ఉద్దేశించి నెతన్యాహు ప్రశ్నించారు. అగ్రరాజ్యంతో సంబంధాలు ఎలా నిర్వహిస్తారని అడిగారు. అమెరికా విధానంలో సంభవించే పెద్ద మార్పుకు సిద్ధమవుతూ.. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న రోజుల్లోనే ఇజ్రాయెల్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.

మణిపూర్‌లో మళ్లీ హింస.. నలుగురి మృతి



మణిపూర్‌లో మళ్లీ హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. గత 24 గంటల్లో రాష్ట్రంలోని రెండు చోట్ల హింస చెలరేగింది. ఈ ఘటనల్లో నలుగురు చనిపోయారు. ఒక హింసాత్మక ఘటన ఆదివారం రాత్రి జరగగా.. మరో ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. మైతీలు, పంగల్ ముస్లింలు నివసించే చోట ఆదివారం రాత్రి ఓ సంగీత కార్యక్రమం జరిగింది. ఈ క్రమంలో కొంతమంది దుండగులు రాళ్లు రువ్వారు. అంతేకాకుండా కాల్పులు కూడా జరిపారు. ఈ కాల్పుల్లో పలువురు గాయపడగా.. ఓ యువకుడు చనిపోయాడు.రెండో ఘటనలో సోమవారం ఉదయం ఈస్ట్ ఇంఫాల్ జిల్లాలోని ఖమేన్‌లోక్ సమీపంలోని కొండప్రాంతంలో వంటచెరుకు కోసం వెళ్లిన వారిపై ట్రైబల్ మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు చనిపోయారు. పలువురు గాయపడ్డారు. ఈ హింసాత్మక ఘటనలతో స్థానిక గ్రామస్థులు కోపోద్రిక్తులయ్యారు. హింసకు వ్యతిరేకంగా ఇంఫాల్‌లో సోమవారం భారీగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. దీంతో నగరం మొత్తం స్తంభించిపోయింది. పలువురు స్థానికులు రెండు మృతదేహాలను ముఖ్యమంత్రి నివాసం బయట ఉంచి ఆందోళన నిర్వహించారు. తర్వాత పోలీసులు లాఠీఛార్జ్ చేసి నిరసనకారులను అక్కడి నుంచి పంపించారు. కాగా.. ట్రైబల్ మిలిటెంట్ల కాల్పుల్లో గాయపడి రాజ్ మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ముఖ్యమంత్రి థోక్ చోమ్ లోకేషోర్ సింగ్ పరామర్శించారు

మీ పాత్ర లేకపోతే సీబీఐ విచారణ చేపట్టండి..

సీఎం రేవంత్‌కు మన్నె క్రిశాంక్ సవాల్



మాక్స్‌బియన్ ఫార్మా కానీ, మైండ్‌వాల్ట్ కార్పొరేట్ స్కూల్స్ కానీ, మెడికవర్ ఆస్పత్రుల మీద వస్తున్న ఆరోపణలపై అక్కడున్న మీడియావాళ్లు అడిగినపుడు రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్‌లో మొదలేమో తనను పెయిడ్ క్వశ్చన్స్ అడగకండి అన్నరు.. తర్వాతేమో ఒక్క ఆధారమన్నా చూపించండి అన్నరు. ఇవన్నీ అంశాలల్లో కూడా కొన్ని నెలల నుంచి ఆధారాలు బయటపెడుతూనే ఉన్నామని బీఆర్ ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ తెలిపారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. . ఎట్లా ఒక ఆస్పత్రిని రూ.13200కు అమ్మేస్తరు.. ఆ ఆస్పత్రిలో ఉన్న డైరెక్టర్లలో అల్లుడు మాక్స్‌బియన్ ఫార్మాలో ఉంటరు.. అమ్మాయి నిర్మాణాలు చేస్తున్న కార్పొరేట్ స్కూల్స్ అయిన మైండ్‌వాల్ట్‌లో ఉంటరు.. ఇవాళ ఇవన్నింటి మీద ప్రశ్నలు అడిగినప్పుడు రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదు.. ఎదురేమో రకరకాల దుష్ప్రచారం చేస్తరని మన్నె క్రిశాంక్ ఆరోపించారు.వారికి, వారి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఛానళ్లు, పత్రికల్లో కేటీఆర్, కేసీఆర్‌మీద దుష్ప్రచారాలు చేయడం..వాళ్లు నేరుగా వచ్చి సమాధానాలు కూడా చెప్పడం,, కేటీఆర్, హరీశ్ రావు సమాధానాలు చెప్పడం, కేసీఆర్ లీగల్ గా ఎదుర్కోవడం, కమిషన్‌కు సమాధానాలు చెప్పడం.. అవును రేవంత్ రెడ్డి మీకు సంబంధం లేకపోతే విచారణ చేపట్టండి. సులభంగా అయిపోతది.. ఇవేమిట్లో కూడా మీ పాత్ర లేకపోతే సీబీఐ విచారణకు ఆదేశించండి అయిపోతది. ఆ సీబీఐ ముందు మేం పోయి డాక్యుమెంట్స్ పెడతం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో సీబీఐ రావాలంటే రేవంత్ రెడ్డి అనుమతి ఉండాలి. మరి రేవంత్ రెడ్డి ఇందులో ఏం లేదు ఒక్క ఆధారం కూడా లేదన్నప్పుడు .. మీరు అంత క్లీన్‌గా ఉన్నపుడు ఇక్కడ పెట్టిన ఈ అంశాల మీద సీబీఐ విచారణ పెట్టండి.. మేమే ఈ డాక్యుమెంట్స్ , డైరెక్టర్స్, షేర్ హోల్డర్స్ అన్నీ పెడతమన్నారు మన్నె క్రిశాంక్ .

ఉరి తాళ్లతో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

నాగర్‌కర్నూల్ : జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నాగర్‌కర్నూల్ జిల్లాలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు మెడలో ఉరితాళ్లతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, ఎన్నో ఏళుగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమను ఆదుకోకపోతే తమకు ఉరి తాళ్లే దిక్కవుతాయని పేర్కొన్నారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగులకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (జుఝా) కల్పించాలని డిమాండ్ చేశారు.

దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- రంగలీల మైదానాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ, జీడబ్ల్యూఎంసీ కమిషనర్

- రావణాసుర వధ సందర్భంగా ప్రత్యేక భద్రతా చర్యలకు ఆదేశం







వరంగల్, అక్టోబర్ 19 :లివరంగల్ నగరంలోని రంగలీల మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి మైదానంలో ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రావణాసుర వధ కార్యక్రమంలో అగ్నిప్రమాదాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి వేడుకలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని సూచించారు.

కుమారుడి జన్మదినం సందర్భంగా మహా అన్నదానం

ఆకలితో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం
అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్




జనగామ, అక్టోబర్ 19 : జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బల్దే కౌశల్ జన్మదినాన్ని పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌశల్ తల్లిదండ్రులు బల్దే లత, చంద్రమౌళి దంపతులు తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా మాతా శిశు ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన రోగులు, వారి సహాయకులు, ప్రజలకు అన్నదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్‌రాజ్ మాట్లాడుతూ బల్దే కౌశల్‌కు ఫౌండేషన్ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఆకలి చావులు లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా ఆడంబరాలకు బదులుగా ఆకలితో ఉన్నవారికి ఒక్క పూట భోజనం అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. యువత గ్రామ, పట్టణ స్థాయిల్లో నిరుపేద కుటుంబాలు, నిరాశ్రయులు, అభాగ్యులకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కొయ్యడ రవి, సిద్ధిరాల చందు, మంద సాయికిరణ్, నారదాసు ఈశ్వర్, దండం పవన్, ఎండీ అప్రోజు, ఎండీ పాషా, బొల్లం కనకరాజు, పిట్టల కృష్ణ, పవన్, సిద్ధిరాల సాయితేజ, ఉదయ్, కొయ్యడ విశ్వ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్

పాపిరెడ్డి కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు -- ప్రత్యేక పూజలు నిర్వహించిన అనిల్ కుమార్ యాదవ్





అభ్యుదయం శేరిలింగంపల్లి (19 అక్టోబర్) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన పలు బతుకమ్మ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని, బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు, పూల ప్రాముఖ్యతకు, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాయి. తరతరాలుగా కొనసాగుతున్న బతుకమ్మ పండుగను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి పండుగలు ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.
పాపిరెడ్డి కాలనీలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు, స్థానికులు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో ఆనందాన్ని, ఐక్యతను నింపాలని ఆకాంక్షించారు.

రేవంత్ పాలనలో రైతుల అరిగోస..

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆగ్రహం



వనపర్తి టౌన్, అక్టోబర్ 19 : ఇది కాలం తెచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం వనపర్తి జిల్లా పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో వందలాది ఎకరాల్లో ఎండిన పంటలను బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. రైతులు రూప్లానాయక్, దేశ్యానాయక్, చందునాయక్, దూద్యా నాయక్ తదితరులు ఎండిన తమ పంటలను చూపుతూ నిరంజన్‌రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. ఎకరానికి రూ.25 వేలు పెట్టుబడి పెట్టామని, పొట్ట దశకు వచ్చిన పంట.. కరెంట్ కోతలతో కండ్ల ముందే నీళ్లందక ఎండిపోయినట్టు రైతులు విలపించారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు, 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా రైతులను అరిగోస పెడుతున్నారని ధ్వజమెత్తారు. నష్టపోయిన పంటలపై రాష్ట్రవ్యాప్తంగా సమీక్ష నిర్వహించి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండున్నర కోట్ల మంది రైతులు ఆధారపడి ఉన్నారని, వారంతా తిరగబడే పరిస్థితిని ప్రభుత్వమే కల్పించిందని దుయ్యబట్టారు. రైతులు ఆధైర్యపడొద్దని, అండగా ఉంటామని, ప్రభుత్వంతో పోరాడి పరిహారం అందేలా చూస్తామని భరోసానిచ్చారు. ఒక్క పెద్దగూడెం తండాలోనే 15 ఎకరాల వరి నిలువునా ఎండిందని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాల్లో సగటున 100 నుంచి 500 ఎకరాలు వానకాలం పంటలు ఎండిపోయాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఓటు వేసినందుకు చెప్పుతో కొట్టుకుంటామని బహిరంగంగా చెప్తున్నారని అన్నారు. అయినా ఈ సర్కార్‌కు బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీటి లభ్యత ఉన్నా, పాలమూరు, కేఎల్ఐ పంపులు నడపడం లేదని విమర్శించారు. గోదావరి, కృష్ణా నీళ్లు ఆంధ్రా పాలేశారని, కృష్ణా జలాలు 100 టీఎంసీలు తరలించుకుపోయారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనతో కృష్ణా నీటిని ఆంధ్రా సీఎం చంద్రబాబు 700 కి.మీ. దూరంలోని కుప్పానికి తరలించుకు వెళ్లినట్టు తెలిపారు. నీటిని ఒడిసి పట్టుకునే సోయి కాంగ్రెస్ సర్కార్‌కు లేకుండా పోయిందని విమర్శించారు.

టీజీపీఎస్సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

పారదర్శకతకు పెద్దపీట వేయాలి: టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

అక్టోబర్ 24, 26 తేదీల్లో కాలుష్య నియంత్రణ మండలి ఉద్యోగ నియామక పరీక్షలు

పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లపై నిషేధం.. ఆలస్యంగా వస్తే అనుమతి లేదు





హనుమకొండ, అక్టోబర్ 19 : తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించనున్న టీజీపీఎస్సీ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్షల ఏర్పాట్లు, భద్రత, సాంకేతిక సదుపాయాలపై సమీక్షించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ అక్టోబర్ 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××), అక్టోబర్ 26న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించను న్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల నిర్వహణలో చిన్నపాటి పొరపాటుకు కూడా తావులేకుండా అధికారులు బాధ్యతాయు తంగా వ్యవహరించాలని సూచించారు.

ప్రశ్నపత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు

ప్రశ్నపత్రాల లీకేజీకి అవకాశం లేకుండా అధునాతన సాంకేతిక భద్రతా చర్యలు చేపట్టినట్లు చైర్మన్ తెలిపారు. పరీక్షకు కొద్ది గంటల ముందే ప్రశ్నపత్రాలను ఖరారు చేసే విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు, తనిఖీ అధికారులు, సిబ్బంది సెల్‌ఫోన్లు తీసుకురాకూడదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే నిబంధనల మేరకు పరిమిత వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఒక ఇన్విజిలేటర్‌ను నియమించాలని ఆదేశించారు.

నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు కనీసం గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఉదయం 9.30 గంటలు, మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. మహిళా అభ్యర్థుల తనిఖీలకు మహిళా పోలీసులను నియమించాలని, కేంద్రాల పరిసరాల్లో ర్యాలీలు, ధర్నాలు, సభలకు అనుమతులు ఇవ్వకూడదని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.

జిల్లాల్లో పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిలి

హనుమకొండ జిల్లాలో టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో పటిష్ట భద్రత, అభ్యర్థుల తనిఖీలు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటామని పేర్కొన్నారు.

దుర్గమ్మ ఉత్సవాలకు దాతల చేయూత...

సంపత్ దంపతుల రూ.51,116 విరాళం..

శ్రీశైలం గౌడ్ సౌండ్ బాక్సుల అందజేత



గట్టుప్పల్,
క్టోబర్ 19: దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు నామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కంచుకుంట్ల సంపత్, వసంతలక్ష్మి దంపతులు రూ.51,116 విరాళంగా అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరమల్ల శ్రీశైలం గౌడ్ సుమారు రూ.30 వేల విలువైన సౌండ్ బాక్సులతో పాటు రూ.5,016 నగదును ఆలయ కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటరమణ శర్మ, సర్పంచ్ జగన్నాధం, ఉపసర్పంచ్ కమ్మం లక్ష్మయ్య, బిమగని మల్లేశం, మాధగని సత్తయ్య, భవాండ్ల శ్రీనివాస్, మోదుగు సత్తిరెడ్డి, అల్వాల్‌రెడ్డి, పగడాల రాజు, గజావెల్లి లక్ష్మయ్య, మాధగని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నీలగిరి వార్త /అక్టోబర్ 19/నల్గొండ జిల్లా ప్రతినిది :శంకర్ మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ 2వ వార్డులో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా.

అమ్మవారికి మహిషాసుర మర్దిని అలంకరణ.



వరంగల్ .భద్రకాళీ దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసురమర్ధిని గా అలంకరించి పూజానాధలు నిర్వహించారు. వరాహ పురాణాన్ని అనుసరించి సిద్ధిధాత్రి దుర్గాక్రమంలో బోధాయనోక్త నవరాత్ర కల్పాన్ననుసరించి శుంభహా దుర్గా క్రమంలోనూ అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం వసంతోత్సవం చతురస్తసేవ, సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహనసేవ) అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. రేపు ఉదయం నవరాత్ర మహోత్సవముల పూర్ణాహుతి నిర్వహించబడుతుంది. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా గోవా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విశ్వజిత్ రాణే దేవ్యా రాణె, ఎం. ఎల్.ఏ గోవా, ఐశ్వర్య రాణే, అరుంధతి రాణె కరీంనగర్ వాస్తవ్యులు యాదా సత్యదీప్-ప్రవళిక దంపతులు, యాదా రూహి తదితరులున్నారు.
సోమవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి తదితరులున్నారు. పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు కమటం వేణుగోపాల్, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, చిదర అంజనీదేవి, కల్లూరి పవన్ కుమార్, కారెంగుల సురేష్ బాబు, మాడిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్సాఫ్ కలెక్టర్ అమ్మా.

చిన్నారుల భద్రతకు సలాం!

వరంగల్ కలెక్టర్ మేడమ్‌కు మహిళల సెల్యూట్!

సద్దుల బతుకమ్మలో చిన్నారుల భద్రతకు ప్రత్యేక రిస్ట్ బ్యాండ్లు

ఉర్సుగుట్ట వద్ద చిన్నారులకు రిస్ట్ బ్యాండ్లు అందజేసిన.

ఖిలా వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్



వరంగల్
సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు మహిళలు అభినందనలు తెలియజేస్తున్నారు. పండుగ వేడుకల్లో పిల్లలు తప్పిపోకుండా వారి చేతికి తల్లిదండ్రుల మొబైల్ నంబర్లు ఉన్న రిస్ట్ బ్యాండ్లను వేయించే ప్రత్యేక ఏర్పాట్లు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. కలెక్టర్ మేడమ్‌కు సెల్యూట్" అంటూ ప్రశం సిస్తున్నారు.
వరంగల్ నగరంలోని పలు ప్రధాన కేంద్రాల్లో సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారుల సమన్వ యంతో చిన్నారులకు తల్లిదండ్రుల మొబైల్ నంబర్లు ముద్రించిన రిస్ట్ బ్యాండ్లను అందజేస్తున్నారు.
ఉర్సుగుట్ట వద్ద రిస్ట్ బ్యాండ్ల పంపిణీ ఖిలా వరంగల్ మండలం ఉర్సుగుట్ట వద్ద ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఖిలా వరంగల్ మండల తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ చిన్నారులకు తల్లిదండ్రుల మొబైల్ నంబర్లు ఉన్న రిస్ట్ బ్యాండ్లను అందజేశారు. పండుగ రద్దీలో పిల్లలు తప్పిపోయిన సందర్భంలో వారిని గుర్తించి, తల్లిదండ్రులకు సమాచారం అందించేందుకు ఈ రిస్ట్ బ్యాండ్లు ఉపయోగపడనున్నాయి. ముందస్తు జాగ్రత్తగా చేపట్టిన ఈ చర్య తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తోంది.
రిస్ట్ బ్యాండ్‌పై తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు!సద్దుల బతుకమ్మ వేడుకల్లో చిన్నారులు తప్పి పోయినప్పుడు వారి చేతికి ఉన్న రిస్ట్ బ్యాండ్‌పై నమోదైన తల్లిదండ్రుల మొబైల్ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించే అవకాశం ఉంటుంది. దీంతో చిన్నారులను వారి కుటుంబ సభ్యుల వద్దకు సురక్షితంగా చేర్చేందుకు వీలవుతుంది. భారీ జనసందోహం ఉండే పండుగ వేడుకల్లో ఇలాంటి ముందస్తు జాగ్రత్తలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మహిళలు అభిప్రాయపడుతున్నారు.
చిన్నారుల భద్రతకు పెద్దపీట.. మహిళల హర్షం.
సద్దుల బతుకమ్మ వంటి భారీ వేడుకల్లో చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అభినందనీయమని మహిళలు పేర్కొంటున్నారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు, ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న అధికారులకు అభినందనలు తెలుపుతున్నారు.
బతుకమ్మ సంబరాలు ఆనందంగా సాగాలి.. ప్రతి చిన్నారి క్షేమంగా ఇంటికి చేరాలి" అంటూ కలెక్టర్ చొరవను మహిళలు ప్రశంసిస్తున్నారు.

గట్టుప్పల్ మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు

కాంగ్రెస్ యువ నాయకుడు దోర్నాల భరద్వాజ్



గట్టుప్పల్, అక్టోబర్ 19 : గట్టుప్పల్ మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దోర్నాల భరద్వాజ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రజలంతా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకో వాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సు లతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరికీ విజయాలు చేకూరాలని భరద్వాజ్ ఆకాంక్షించారు.

కొత్తవాడలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో అన్నప్రసాద వితరణ ప్రారంభించిన.

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ ఎలగం లీలావతి సత్యనారాయణ,



వరంగల్ సోమవారం 23వ డివిజన్ కొత్త వాడ యందు నవరాత్రి ఉత్సవాల భాగంగా వారాహిణి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మ వారి మండపం వద్ద పాల్గొని దర్శించుకొని అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ,
వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణకి అనంతరం వీరికి కమిటీ వారు శాలువాతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో 22వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బస్వారాజు కుమార్, కొక్కుల సతీష్,చిప్ప వెంకటేశ్వర్లు చల్లా కుమారస్వామి, శ్రీమాన్,మరియు కమిటీ సభ్యులు, సాయి, పాక శివ, ప్రసన్న, భాషి, పృథ్వి, గణేష్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి.

నగర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు.

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.



వరంగల్
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పర్వదినం నగర ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం ఆయురా రోగ్యాలు, సుఖసంతో షాలతో వర్ధిల్లాలని, ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐకమత్యం మరింత బలపడాలని కోరుకుంటూ నగర ప్రజలందరికీ హృదయపూర్వక విజయద శమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉర్సు గుట్ట ప్రాంతంలో నవంబర్ 6న జరిగే నరకాసుర వద కార్యక్రమానికి

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును ఆహ్వానించిన.

నిర్వహణ కమిటీ సభ్యులు.

వరంగల్ ప్రాచీన కాలంలో జరిగిన యదార్ధమైన సంఘ టనలను నేటి తరానికి తెలియపరిచే దీపావళి పం డుగ సందర్భంగా జరుగు నరకాసురవధ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని మాజీ శాసనమండలి సభ్యులు కొండ మురళీధర్ రావు అన్నారు శనివారం రోజున నరకాసురవద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో కొండ మురళీధర్ రావు కు పూల మొక్కను అందజేసి నవంబర్ ఆరో తారీఖున సాయంత్రం న జరుగు నరకాసుర వద ఉత్సవాలకు విచ్చేయవలసినదిగా ఆహ్వానించినారు మాజీ శాసనమండలి సభ్యులు కొండ మురళీధర్ రావు ప్రయాసలకు కూడుకున్న కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి అన్ని సౌకర్యములు సమకూర్చుటకు తాను శాయశక్తుల కృషి చేస్తానని నా వంతు కర్తవ్యం గా నరకాసుర వద ఉత్సవాల జరుగు ఖర్చులలో ఒక లక్ష రూపాయలు విరాళం ఇస్తున్నానని మురళీధర్ రావు తెలియపరచి వెంటనే లక్ష రూపాయలు నగదు కమిటీకి అందజేసినారు ఈ కార్యక్రమంలో నరకాసుర వద ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరుపల్ల గౌతం ,ఆవునూ రి రామ్మూర్తి ,దూడే బాల, కొమురెల్లి ,శెట్టి మోహన్, తవుటం నరసింహ ,ద్రౌపతి సురేష్, కుండె రాజు ,పోలం రంజిత్ ,దాసరి రాజు, కుండె సదానందం, గౌడ కోటేశ్వర్, బలభద్ర శివకృష్ణ లు ఉన్నారు.

కరువు, ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు..

చైర్మన్‌గా భట్టి విక్రమార్క!



తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావాన్ని సమీక్షించి, వాటిని అధిగమించేందుకు అవసరమైన చర్యలపై సిఫార్సులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఈ మంత్రివర్గ ఉపసంఘానికి డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి ఈ సబ్‌కమిటీలో సభ్యులుగా ఉండన్నారు.ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును ఈ కమిటీకి ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించారు. ఆయన సబ్‌కమిటీ సమన్వయ బాధ్యతలు నిర్వహించడంతోపాటు, కమిటీ తీసుకునే నిర్ణయాలు, సిఫార్సులపై ముఖ్యమంత్రికి ఎప్పటికప్పుడు సమాచారం అందించనున్నారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు

పలు చోట్ల రెబల్స్ బెడద



కర్నూలు, పొత్తుల్లో భాగంగా టికెట్లు దక్కించుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు పలు చోట్ల రెబల్స్ బెడద ఎదురవుతోంది. టికెట్ వచ్చిందని సంతోషంతో నామినేషన్లు వేస్తే.. అధిష్టానాలను ఎదురించి కొంత మంది నేతలు రెబల్స్‌గా నామినేషన్లు వేశారు. రేపు నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు కావడంతో.. అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. రెబల్స్‌గా పోటీ చేస్తే తమ గెలుపోటములపై ఎక్కడ ప్రభావం చూపుతాయో..? అని ఆందోళన చెందుతున్నారు. రెబల్స్‌ను బరి నుంచి తప్పించాలని కోరుతున్నారు. రెబల్స్ మాత్రం బరి నుంచి తప్పుకునేది లేదని.. పోటీ చేసి తీరుతామని తెగేసి చెబుతున్నారు. దీంతో రాజకీయం రసవత్తరంగా మారిన వైనంపై తెలుగు ప్రభ ప్రత్యేక పుర పోరు రసవత్తరంగా మారింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు కార్పొరేషన్‌తో పాటు ఆదోని, నంద్యాల, ఎమ్మిగనూరు, డోన్ మున్సిపాలిటీలు, గూడూరు, నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, బేతంచర్ల నగర పంచాయితీలు ఉన్నాయి. పొత్తులో భాగంగా కూటమి ప్రభుత్వం గూడూరు నగర పంచాయతీ చైర్మెన్ సీటును బీజేపీకి, మిగిలిన కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల చైర్మెన్ సీట్లను టీడీపీ కి కేటాయించారు. రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థులను కూడా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. కర్నూలు కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా విజయ ప్రత్యూష (టీడీపీ), ఆదోని సీటు ను నాగమణి(టీడీపీ), నంద్యాల సీటు ను డాక్టర్ బాబన్(టీడీపీ), ఎమ్మిగనూరు సీటును మాచాని సునీత(టీడీపీ), డోన్ సీటును కోట్ల సుజాతమ్మ(టీడీపీ) గూడూరు సీటును డమాం సునీత బాయి(బీజేపీ), నందికొట్కూరు సీటు ను మొల్ల సాబేరున్నిసా(టీడీపీ), ఆత్మకూరు సీటు ను డాక్టర్ గోవిందరాజులు(టీడీపీ), ఆళ్లగడ్డ సీటును షేక్ షరీఫా(టీడీపీ), బేతంచర్ల సీటు ను టీఈ లోకేష్ గౌడ్(టీడీపీ) కి కేటాయించారు. దీంతో వారు నామినేషన్లు దాఖలు చేశారు.

జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి టీజీ భరత్



విజయానికి, ధర్మానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మంత్రి టీజీ భరత్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని, సానుకూల ఆలోచనలను నింపాలని, జిల్లా ప్రజలందరికీ శుభం కలగాలని మంత్రి టీజీ భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దుమ్ముగూడెం ఆనకట్టలో నీటి నిల్వ పెంపునకు చర్యలు- మంత్రి తుమ్మల



భద్రాద్రి బ్యూరో (తెలుగుప్రభ): రానున్న వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మూడు జిల్లాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న జలవనరులను పొదుపుగా వినియోగించాలని సూచించారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లభించేలా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, నవంబర్ నుంచి పనులు ప్రారంభించేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్టను సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఆనకట్ట వద్ద ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ, భవిష్యత్తు అవసరాలు, నిల్వ సామర్థ్యాన్ని పెంచే అవకాశాలపై అధికారులతో సమీక్షించారు.

దుమ్ముగూడెం ఆనకట్ట పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 0.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 0.5 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేసుకునే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. గోదావరిలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుకూల పరిస్థితులు పరిమితంగా ఉన్నందున అందుబాటులో ఉన్న నీటిని వృథా కాకుండా సంరక్షించుకోవాలన్నారు. ఆనకట్ట నుంచి మూడు జిల్లాలకు తాగునీరు అందించాల్సి ఉన్నందున వేసవిలో ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఆనకట్ట వద్ద సుమారు ఒక మీటరు ఎత్తు వరకు ఇసుక బస్తాలు ఏర్పాటు చేసి నీటి నిల్వను పెంచే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి సూచించినట్లు వెల్లడించారు. విజయదశమి పండుగ రోజైనా పనులకు ఆటంకం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించి, నీటి ప్రవాహం తగ్గకముందే పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ చర్యల ద్వారా ఒక టీఎంసీకి పైగా నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటే వేసవిలో తాగునీటి అవసరాలను మరింతకాలం తీర్చవచ్చని తెలిపారు.

ప్రాణహిత జలాలను ఒడిసి పడితే.. కరువుకు అడ్డుకట్ట వేయవచ్చు- కవిత



మహాదేవపూర్/కాళేశ్వరం (తెలుగు ప్రభ): రాష్ట్రంలో కరువు ఛాయలు అలముకున్న తరుణంలో మహారాష్ట్ర నుంచి ప్రాణహిత ద్వారా వస్తున్న గోదావరి జలాలు వృథాగా పోతున్నాయి. ఈ జలాలకు అడ్డుకట్ట వేస్తే రాష్ట్రంలో నెలకొన్న సాగు, తాగునీటి కష్టాలు తీరుతాయని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అభిప్రాయపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రాణహిత నుంచి రోజుకు రెండు టీఎంసీల చొప్పున నీరు గోదావరిలో కలిసి వృథాగా వెళ్లిపోతోందని, దీనిని ఒడిసిపడితే 10 లక్షల ఎకరాలకు పైగా పంటలను కాపాడుకోవచ్చని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిందన్న కారణంతో ప్రభుత్వం నీటిని నిల్వ చేయడం లేదని, ఇది సరైన వైఖరి కాదని విమర్శించారు. మేడిగడ్డను ముట్టుకోకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ పరిధిలో అప్రోచ్ కెనాల్ వద్ద గోదావరిలో కాఫర్ డ్యామ్ నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుందని సూచించారు. సుమారు రూ.25 కోట్ల వ్యయంతో నెల నుంచి నెలన్నరలో ఈ నిర్మాణం పూర్తవుతుందని, దీంతో అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీటిని నిల్వ చేసుకునే వీలు కలుగుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని ప్రకటించిందని, 1.36 కోట్ల ఎకరాల ఆయకట్టు ప్రమాదంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకుంటేనే కరువు నుంచి బయటపడగలమని అన్నారు.

ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు రూ.93 వేల కోట్లు వెచ్చించారని, ఇంకా కాలువల పనులు పూర్తికాలేదని, పూర్తి స్థాయిలో ప్రాజెక్టు పూర్తి కావాలంటే మరో రూ.43,500 కోట్లు అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 21 వేల చెరువుల్లో నీరు లేక గంగవుత్రులు, ముదిరాజులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

ఇదిలా ఉండగా మంథని నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టించుకోవడం లేదని కవిత విమర్శించారు. తన సొంత నియోజకవర్గంలోనే 45 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వలేకపోతున్నారని అన్నారు. రూ.40 వేల కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ పథకం కూడా నిర్వీర్యమవుతోందని ఆరోపించారు. కరువు నేపథ్యంలో రాజకీయ విమర్శలకు పోకుండా ప్రభుత్వానికి సూచనలు ఇస్తున్నామని, కాఫర్ డ్యామ్ నిర్మాణంపై సలహాలు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నెలన్నరలోపు ప్రభుత్వం నిర్మాణం ప్రారంభించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

దుబాయిలో బతుకమ్మ సంబరాలు



ఎల్లారెడ్డిపేట, :ఐపీఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు దుబాయ్ ఇండియన్ పీపుల్స్ ఫోరం తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వరుసగా ఐదో సంవత్సరం బతుకమ్మ పండుగ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రవాస తెలంగాణ ఆడబిడ్డల సమక్షంలో ఉత్సాహభరితంగా జరుపుకున్నారు.

ఈ వేడుకలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఐపీఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు రాకేష్ బౌరా, ఐపీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ సింగ్, ఐపీఎఫ్ జాతీయ సంయుక్త కార్యదర్శి కుంభాల మహేందర్ రెడ్డి, మరియు ఎన్ఆర్ఐ కో-కన్వీనర్ అభినవ్ భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొని వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు.

తెలంగాణ ఆడబిడ్డలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,బతుకమ్మ పాటలు మరియు జానపద గీతాలతో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రవాస గడ్డపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది .తెలం గాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను విదేశాల్లోనూ ఘనంగా నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ, గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న భారతీయ కార్మికులకు, ముఖ్యంగా తెలంగాణ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం పట్ల తనకున్న నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు.

ఐపీఎఫ్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న బతుకమ్మ వేడుకలు, ఐదో సంవత్సరంలోనూ విజయవంతంగా నిర్వహించబడటం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.భవిష్యత్తులోనూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు ప్రవాస భారతీయుల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలకు ఐపీఎఫ్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ముఖ్య అతిథులకు, మహిళలకు, ఐపీఎఫ్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు, వివిధ సంస్థల ప్రతినిధులకు మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఐపీఎఫ్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సత్యం కు అరవింద్ ప్రశంసలు

దుబాయ్ లో స్థిరపడ్డ ప్రముఖ ఎన్నారై రాధారపు సత్యం ను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేకంగా అభినందించారు దుబాయిలో జరిగిన బతుకమ్మ వేడుకలకు హాజరైన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ గల్ఫ్ లో ప్రవాస భారతీయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రాధారపు సత్యం చేస్తున్న కృషి అభినందనీయమని భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు



వంటగ్యాస్ షాక్..

ఢిల్లీ, మార్చి 7 దేశంలో వంటగ్యాస్ ధరలు మరోసారి భారీగా పెరగడం ప్రజల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.60 పెంచగా, కమర్షియల్ సిలిండర్ ధరను రూ.115 పెంచుతూ చమురు మార్కెటింగ్ సంస్థలు తాజాగా నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ఈ ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. దీంతో తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.965కి చేరింది. అయితే ఉజ్వల పథకం కింద అందించే సబ్సిడీ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదని చమురు సంస్థలు స్పష్టం చేశాయి. ఈ ధరల పెంపు వెనుక ప్రధాన కారణం పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు, అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న క్రూడ్ ఆయిల్ ధరలే కారణంగా తెలుస్తోంది.దేశవ్యాప్తంగా గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.60 పెరిగింది. అలాగే హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వ్యాపార సంస్థలు వినియోగించే కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.115 పెరిగింది. ఈ పెంపు వెంటనే అమల్లోకి రావడంతో వినియోగదారులు అదనపు భారం భరించాల్సి వస్తోంది. హైదరాబాద్‌లో గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.965గా ఉంది. ఇతర నగరాల్లో కూడా ధరలు ఇదే విధంగా పెరిగాయి.

స్థిరంగా వెండి, బంగారం ధరలు..

ఈ రోజు ఎలా ఉన్నాయంటే..



అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు ఆ తర్వాత స్థిరీకరణకు గురవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా పెరిగిన ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి స్థిరంగా వెండి, బంగారం ధరలు.. ఈ రోజు ఎలా ఉన్నాయంటే..

అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు ఆ తర్వాత స్థిరీకరణకు గురవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా పెరిగిన ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి విద్యార్థినులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి
అహ్మదాబాద్ పిచ్.. టీమిండియా ఆందోళన పడుతోందా..
లిటిల్ ఫ్యాన్ ఆవేదన.. చిన్నారికి విజయ్, రష్మిక ఆహ్వానం
ఈ రోజు (మార్చి 8న) ఉదయం 6:30 గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,63,640 దగ్గర ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,000 దగ్గర ఉంది (శ్రీఅజవ స్రశీశ్రీఎ తీఖ్‌వం). ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,63,800కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,50,150కి చేరుకుంది. మరోవైపు వెండి ధర కూడా స్థిరంగా కొనసాగుతోంది. మూడు లక్షల రూపాయల మార్క్ దిగువకు వచ్చేసింది. ఈ నేపథ్యంలో ఈ రోజు పలు నగరాల్లో బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో పరిశీలిద్దాం..

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ.1,63,640, రూ.1,50,000

విజయవాడలో రూ.1,63,640, రూ.1,50,000

ఢిల్లీలో రూ.1,63,800, రూ.1,50,150

ముంబైలో రూ.1,63,640, రూ.1,50,000

వడోదరలో రూ.1,63,700, రూ.1,50,050

కోల్‌కతాలో రూ.1,63,640, రూ.1,50,000

చెన్నైలో రూ.1,63,640, రూ.1,50,000

బెంగళూరులో రూ.1,63,640, రూ.1,50,000

కేరళలో రూ.1,63,640, రూ.1,50,000

పుణెలో రూ.1,63,640, రూ.1,50,000

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో

కాలం మారింది. కాలంతో పాటు మహిళల జీవితాలూ మారుతున్నాయి. పురుషులతో సమానంగా ఆర్థికంగానూ ఎదుగుతున్నారు. గతంలో నగనట్రాకే పరిమితమైన మహిళాభరణులు ఇప్పుడు ఇతర పెట్టుబడులపైనా దృష్టి...
మగువకు ఆర్థిక భరోసా

కాలం మారింది. కాలంతో పాటు మహిళల జీవితాలూ మారుతున్నాయి. పురుషులతో సమానంగా ఆర్థికంగానూ ఎదుగుతున్నారు. గతంలో నగనట్రాకే పరిమితమైన మహిళాభరణులు ఇప్పుడు ఇతర పెట్టుబడులపైనా దృష్టి పెడుతున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా మన దేశంలో మహిళలకు అందుబాటులో ఉన్న పెట్టుబడి మార్గాలు ఏమిటో తెలుసుకుందాం.

మగువకు ఆర్థిక భరోసా

మీ బ్రెయిన్‌కు సూపర్ టెస్ట్.. ఈ ఫొటోల్లోని మూడు తేడాలను 40 స

ఇరాన్‌కు ఇజ్రాయెల్ ప్రధాని వార్నింగ్

వైభవంగా కనకదుర్గమ్మ మహా కుంభాభిషేకం: మంత్రి ఆనం రామనారాయణ రె

ఎందాకాలం రాగి జావ తాగితే ఇంత మంచిదా..

మహిళలకు బెస్ట్ టూరిస్ట్ ప్రదేశాలు ఇవే

సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు

ఈ ఖద్దాలు... ప్రేమకు చిహ్నాలు

అహ్మదాబాద్ పిచ్.. టీమిండియా ఆందోళన పడుతోందా..

లిటిల్ ఫ్యాన్ ఆవేదన.. చిన్నారికి విజయ్, రష్మిక ఆహ్వానం

విద్యార్థినులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి

రైతు సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉంది: బండి సంజయ్

పీపీఎఫ్

పబ్లిక్ ప్రావిడెంట్? ఫండ్ (పీపీఎ?ఫ)గా పిలిచే ఈ పథకం కాలపరిమితి 15 సంవత్సరాలు. పెట్టుబడులకు ఏ మాత్రం ఢోకా లేకుండా దీర్ఘకాలంలో హామీతో కూడిన స్థిరమైన ఆదాయం కోరుకునే మహిళలకు ఇది అత్యంత నమ్మకమైన పెట్టుబడి. కాకపోతే ఈ పథకంపై వడ్డీ రేటును ప్రభుత్వం మూడు నెలలకు ఒకసారి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సవరిస్తుంది. ప్రస్తుతం ఈ పథకంపై 7.1 శాతం వడ్డీ రేటు అమల్లో ఉంది.

రాత్రి పూట ఇలా చేస్తే ఎన్నో ప్రయోజనాలు..

సాయంత్రం సమయంలో త్వరగా భోజనం చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని నిపుణులు చెప్పడంతో చాలా మంది సాయంత్రం ఆహారాన్ని 6 నుండి 8 గంటల మధ్యలో తీసుకుంటున్నారు. నిద్రించే సమయానికి 2 నుండి 3 గంటల ముందే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. నిద్ర నాణ్యత పెరుగుతుంది. జీవక్రియ రేటు పెరుగుతుంది. అయితే సాయంత్రం సమయంలో త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రించే ముందు ఆకలి అవ్వడం సహజం. దీంతో చాలా మంది చిన్న చిన్న స్నాక్స్ ను తింటూ ఉంటారు. దీని వల్ల శరీరంలోకి క్యాలరీలు ఎక్కువగా వచ్చి చేరతాయి. ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాలి..

త్వరగా భోజనం చేయడం మంచిదే అయినప్పటికీ రాత్రి ఆలస్యంగా స్నాక్స్ తినకుండా ఉండడం కూడా చాలా ముఖ్యం. స్నాక్స్ తినకుండా ఉండడం వల్ల మాత్రమే త్వరగా భోజనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను పొందవచ్చు. కొన్ని చిట్కాలను పాటించడం వల్ల నిద్రించే ముందు స్నాక్స్ తినడాన్ని తగ్గించుకోవచ్చు. లేట్ నైట్ స్నాకింగ్ ను నిరోధించే కొన్ని చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి త్వరగా చేసే భోజనం సంతృప్తికరంగా ఉండేలా చూసుకోవాలి. ప్రోటీన్, కార్బోహైడ్రేట్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. రొట్టె, బ్రౌన్ రైస్, మిల్లెట్స్, ఓట్స్, కొద్దిగా నెయ్యి, నట్స్, సీడ్స్, అవకాడో వంటి ఆహారాలను తీసుకోవాలి. సాయంత్రం భోజనంలో కేవలం కార్బోహైడ్రేట్స్ ను మాత్రమే తీసుకోవడం వల్ల రాత్రి 9 నుండి 11 గంటల మధ్య ఆకలి పెరిగి చిప్స్, తీపి పదార్థాలు తినాలనే కోరిక కలుగుతుంది. కనుక సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల రాత్రి స్నాక్స్ తినాలనే కోరిక సహజంగానే తగ్గుతుంది.

నీళ్లను తాగి చూడాలి..

త్వరగా భోజనం చేసిన తరువాత స్నాక్స్ తినాలనే కోరిక కలగడం సహజం. దీనిని పూర్తిగా నివారించకుండా 2 గంటల తరువవాత చిన్న స్నాక్ ను తీసుకోవచ్చు. అయితే ఇది ఆరోగ్యకరమైనది అయి ఉండాలి. పండ్లు, చియా సీడ్స్, వేడి పాలల్లో పసుపు కలిపి తీసుకోవడం వంటివి చేయాలి. ఇలా చేయడం వల్ల జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. అలాగే కొన్నిసార్లు రాత్రి వేసే ఆకలి నిజానికి దాహం కావచ్చు. ఒక గ్లాస్ నీటిని తాగి 10 నుండి 15 నిమిషాలు వేచి ఉండాలి. ఆకలి తీరినట్టుగా ఉంటే అది దాహం అని అర్థం. అలాగే శరీరానికి సరిపడా నీటిని తాగాలి. నిద్రించే ముందు కాఫీ లేదా చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలను తాగకూడదు. అలాగే రాత్రి 9 తరువాత ఎటువంటి ఆహారాన్ని తీసుకోకూడదని నిర్ణయించుకోవాలి. ఈ అలవాటు ప్రారంభంలో కష్టంగా ఉన్నా ఒకటి నుండి రెండు వారాలు గడిచే కొద్ది అలవాటుగా మారిపోతుంది.



మైక్రోవేవ్‌లో ఆహారాన్ని వండేటప్పుడు మూత పెట్టాలా.. వద్దా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?

నేటి తరుణంలో మైక్రోవేవ్ వాడడం అనేది ఒక సాధారణ విషయమైనది అని చెప్పవచ్చు. చాలా సులభంగా మైక్రోవేవ్ లో ఆహారాన్ని తయారు చేసుకోవచ్చు. ఆహారాన్ని లోపల పెట్టి చిన్న బటన్ నొక్కితే చాలు సరిపోతుంది అని అనుకుంటారు. కానీ చాలా మందికి ఎప్పుడూ ఒక సందేహం ఉంటూనే ఉంటుంది అని చెప్పవచ్చు. మైక్రోవేవ్ లో వండేటప్పుడు మూత పెట్టాలా.. వద్దా.. అనే సందేహం వస్తూనే ఉంటుంది. ఇది చిన్న విషయంగానే అనిపించినా పోషకాలు, భద్రత, ఆహారం గుణం పరంగా ఇది ప్రభావాన్ని చూపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైక్రోవేవ్ లో ఆహారం వండే విధానం కొంచెం భిన్నంగా ఉంటుంది. ఇందులోని నీటి అణువులు వేగంగా కంపించేటట్లు మైక్రోవేవ్ తరంగాలు పని చేస్తాయి. ఆ కంపన వల్ల వేడి ఉత్పత్తి అయ్యి ఆహారాన్ని లోపల నుండి ఉడికిస్తుంది. మైక్రోవేవ్ లో ఆహారం లోపల నుంచే వేడి పుడుతుంది. అందుకే మైక్రోవేవ్ లో ఆహారంలో ఉండే తేమ చాలా ముఖ్యమైనది. మూత పెట్టి వండితే.. మైక్రోవేవ్ లో మూత పెట్టి వండితే ఆవిరి లోపలే ఉంటుంది. దీంతో ఆహారం సమానంగా వేడి అవుతుంది. తేమ తగ్గిపోదు. వంట సమయం కూడా తగ్గుతుంది. తక్కువ సమయం ఉడకడం వల్ల విటమిన్ సి, ఫోలేట్ వంటి కొన్ని యాంటీ ఆక్సిడెంట్లు నిల్వ ఉంటాయి. ఇక మూత లేకుండా వండితే ఆవిరి బయటకు పోతుంది. ఆహారం పైభాగం త్వరగా ఎండిపోతుంది. కొన్ని చోట్ల అధికంగా వేడి పుడుతుంది. ఇలా వండితే పోషకాల నష్టం ఎక్కువగా ఉంటుంది. అలాగే మైక్రోవేవ్ లో వండేటప్పుడు కొన్ని చోట్ల వేడి అధికంగా ఉంటుంది. కొన్ని చోట్ల తక్కువగా ఉంటుంది. మైక్రోవేవ్ లో వండడంలో వచ్చిన పెద్ద సమస్య ఇదే అని చెప్పవచ్చు.



ఇలా ఉడకడం వల్ల బ్యాక్టీరియా పూర్తిగా చనిపోదు. మూత పెట్టి వడడం వల్ల ఆవిరి కారణంగా వేడి సమానంగా ఉంటుంది. కనుక ఆహారం సురక్షితంగా వండే అవకాశాలు పెరుగుతాయి.

ఇలా చేయాలి..

అలాగే మూత పెట్టి వండడం వల్ల కూరగాయల రంగు మెరుగ్గా ఉంటుంది. వాటి సహజమైన రంగు, నిగారింపు, రుచి నిల్వ ఉంటాయి. మూత లేకుండా వండడం వల్ల కూరగాయలు ఎండిపోవడంతో పాటు గట్టిగా అవుతాయి.

ఈ అరుదైన ధగధగల బ్రా వెళ రూ.474 కోట్లు..



ఈ అరుదైన ధగధగల బ్రా వెళ రూ.474 కోట్లు.. ఆ అందానికి ఫ్యాషన్ ప్రియులు గిలగిలా! ఇది చాలా అరుదైన బ్రా. ఇప్పటివరకూ రూపొందించిన బ్రాలలో అత్యంత ఖరీదైనది కూడా ఇదే. అయితే దీనిని ధరించినది ప్రముఖ మీడియా సెలబ్రిటీ కం ఎంటర్ ప్రెన్యూర్ కైలీ జెన్నర్. ఈ బ్యూటీ అలా ర్యాంప్ పై క్యాట్ వాక్ చేస్తుంటే కళ్లన్నీ ఆ ధగధగల బ్రాపైనే. లాస్ ఏంజెలెస్‌లో అక్టోబర్ 18న అత్యంత వైభవంగా జరిగిన విక్టోరియాస్ సీక్రెట్ ఫ్యాషన్ షోలో ప్రఖ్యాత బ్యూటీ ఎంటర్‌ప్రెనర్ కైలీ జెన్నర్ అద్భుతమైన అరంగేట్రం చేశారు. ఈ వేదికపై ఈ అందాల భరిణె బ్రాండ్ ప్రమోషన్స్ లో భాగంగా అత్యంత పాపులరైన -ఫాంటసీ బ్రా-ను ధరించి రన్‌వేపై నడిచి అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా 2018 తర్వాత ఈ ఐకానిక్ ఫాంటసీ బ్రా మళ్లీ రన్‌వేపైకి రావడం ఈ ఫ్యాషన్ షో ప్రత్యేకతను మరింత పెంచింది.

సహజ వజ్రాలు , 75.54 క్యారెట్ల రేడియంట్-కట్ ఫ్యాన్సీ వివిడ్ ఎల్లో డైమండ్‌ను పొందుపరిచారు. ఈ అరుదైన కళాఖండాన్ని సృష్టించడానికి 15 మంది నిపుణులైన కళాకారులు దాదాపు 1000 గంటల పాటు శ్రమించారు. ఆనందికి గుర్తింపు కరువురన్‌వేపై తన విజయవంతమైన ప్రదర్శన అనంతరం కైలీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో బ్యాక్‌స్టేజ్ విశేషాలను అభిమానులతో షేర్ చేసుకున్నారు. తన పేరు ఎంబ్రాయిడరీ చేసిన -విక్టోరియాస్ సీక్రెట్ ఏంజిల్స్- చిహ్నమైన డైమండ్-ఎన్‌క్రస్టెడ్ వింగ్స్ ఉన్న సిగ్నేచర్ పింక్ ట్విస్టెడ్ రోబ్‌లో ఆమె బ్యాక్‌స్టేజ్‌లో కనిపించారు. ఈ అరుదైన , మధురమైన అనుభూతిని -బెస్ట్ డే ఎవర్- అంటూ కైలీ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ అరుదైన ప్రదర్శనకు కైలీకి కుటుంబ సభ్యులు- సన్నిహితుల నుంచి భారీగా మద్దతు లభించింది. ఆమె తల్లి క్రిస్ జెన్నర్ -నా స్వీట్ ఏంజిల్ గర్ల్, నీ గురించి చాలా గర్వంగా ఉంది- అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, కైలీ దానిని తిరిగి షేర్ చేశారు. అలాగే తన బెస్ట్ ఫ్రెండ్ స్టాసి కరణికొలావు, అలబామా బార్కర్ .. హెయిర్ స్టైలిస్ట్ ఇగోర్ రోలెస్ వంటి సన్నిహితులు కూడా సోషల్ మీడియా వేదికగా తమ మద్దతును, అభినందనలను తెలిపారు. నానికి చెడ్డపేరు తీసుకురాకూడదని ఫిక్స్ అయ్యా.. ఫ్యాషన్ షోలో కైలీ రన్‌వేపై నడుస్తున్న సమయంలో ప్రేక్షకుల సీట్లలో కూర్చున్న ఆమె తల్లి క్రిస్ జెన్నర్ .. ప్రియుడు తిమోతీ చలమెట్ ఎంతో గర్వంగా ఉత్సాహపరిచారు. వారిద్దరూ ఎంతో ఆనందంగా క్లాప్స్ కొడుతూ కైలీని ఎంకరేజ్ చేశారు. అత్యంత విలువైన ఫాంటసీ బ్రా ప్రదర్శనతో కైలీ జెన్నర్ ఈ విక్టోరియాస్ సీక్రెట్ షోలో ఫ్యాషన్ చరిత్రలో నిలిచిపోయేలా తన అరంగేట్రాన్ని విజయవంతంగా కొనసాగించారు.

త్రివిక్రమ్ (శ) సునీల్: బెస్ట్ ఫ్రెండ్స్ పంజాగుట్ట రూమ్ జ్ఞాపకాలు ఈ ప్రదర్శనలో కైలీ ధరించిన ఫాంటసీ బ్రా ఎంతో ప్రత్యేకమైనది.. అత్యంత విలువైంది. లగ్జరీ జ్యువెలరీ హౌస్ -జాకోబ్ అండ్ కో- భాగస్వామ్యంతో రూ.474 కోట్లకు పైగా విలువ చేసే (50 మిలియన్లు) ఈ అద్భుతమైన డిజైన్‌ను రూపొందించారు. నాలుగు పౌండ్ల బరువున్న ఈ బ్రాలో 4,410

రకుల్ బికినీ కంటే ఘాటుగా..ఈ క్యాలెండర్ క్రేజ్ ఇంకా ఉందా?


రకుల్ బికినీ కంటే ఘాటుగా..ఈ క్యాలెండర్ క్రేజ్ ఇంకా ఉందా? టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు మకాం మార్చిన రకుల్ ప్రీత్ సింగ్, గ్లామర్ ట్రీట్ ఇవ్వడంలో ఎప్పుడూ ముందుంటుంది. పెళ్లి తర్వాత కూడా అమ్మడి స్పీడ్ ఏమాత్రం తగ్గలేదు. లేటెస్ట్ గా ప్రముఖ బాలీవుడ్ సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ దబూ రత్నానీ క్యాలెండర్ కోసం రకుల్ ఇచ్చిన ఫోజు ఇప్పుడు నెట్టింట సెగలు రేపుతోంది. రెడ్ కలర్ బ్యాక్ డ్రాప్ లో బ్లాక్ షార్ట్, దానికి మ్యాచింగ్ గా బ్లాక్ లెదర్ జాకెట్ వేసుకుని రకుల్ కనిపించిన తీరు కుర్రకారు మతి పోగొడుతోంది. జాకెట్ బటన్స్ ఓపెన్ చేసి, లెగ్స్ అందాలతో ఇచ్చిన ఈ బోల్డ్ ఫోజు సాధారణ బికినీ ఫోటోల కంటే చాలా ఘాటుగా ఉందని నెటిజన్లు పాజిటివ్ గా పొగిడేస్తున్నారు. లాంగ్ బ్లాక్ బూట్స్, గోల్డ్ చైన్ బెల్ట్ తో రకుల్ తనలోని దేరింగ్ యాంగిల్ ను బయటపెట్టింది. నిజానికి ఒకప్పుడు దబూ రత్నానీ క్యాలెండర్ లో కనిపించడం అంటే బాలీవుడ్ స్టార్లకు ఒక పెద్ద స్టేటస్ సింబల్ లా ఉండేది. ఏడాదికి ఒకసారి వచ్చే ఈ క్యాలెండర్ లో తమ అభిమాన హీరోయిన్లు ఎంత బోల్డ్ గా కనిపిస్తారో అని అడియన్స్ కూడా ఈగర్ గా వెయిట్ చేసేవాళ్లు. ఆ ఒక్క ఫోటోతోనే హీరోయిన్ల క్రేజ్ అమాంతం పెరిగిపోయేది. కానీ ఇప్పుడు ట్రెండ్ పూర్తిగా మారిపోయింది.



రామాయణ.. అనుకున్నట్లే 'ప్లాన్' అంతా సెట్!

ఎందుకంటే.. 2026లో

రామాయణ.. అనుకున్నట్లే ప్లాన్ అంతా సెట్! ఒక భారీ సినిమా రైట్స్ దక్కించుకోవడం ఒక టాస్క్ అయితే.. ఆ మూవీతో మంచి లాభాలు పొందడం మరో పెద్ద టాస్క్. ఇప్పుడు ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు ముందున్న టార్గెట్ ఇదే. రణబీర్ కపూర్, సాయిపల్లవి, యశ్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న రామాయణ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసే బాధ్యతలను ఆయన తీసుకున్నారు. దీంతో ఆ సినిమాపై ఉన్న అంచనాలతో పాటు, దిల్ రాజు ప్లాన్ పై మళ్లీ చర్చ మొదలైంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రామాయణ రెండు పార్టులుగా తెరకెక్కుతోంది. మొదటి భాగాన్ని నవంబర్ 5న విడుదల చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఆ సినిమాను ఎస్వీసీ సంస్థ విడుదల చేయనుంది. ఆ విషయాన్ని రీసెంట్ గా మూవీ టీమ్ సోషల్ మీడియాలో అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. అయితే దిల్ రాజుకు ఆ మూవీ రిజల్ట్ ఇప్పుడు ఇంపార్టెంట్ గా మారింది.'బేబీ' తర్వాత మహేష్ బాబు కాంపౌండ్‌లో అడుగు..! ఎందుకంటే.. 2026లో ఇప్పటి వరకు డిస్ట్రిబ్యూషన్ లో ఆయనకు అనుకున్న రేంజ్ లో రిజల్ట్స్ రాలేదు. భారీ అంచనాలతో వచ్చిన కొన్ని సినిమాలు నిరాశపరిచాయి. దీంతో ఇప్పుడు రామాయణ వంటి బడా సినిమాపై ఫోకస్ పెట్టారు.





నాని బ్లడీ రోమియో షూటింగ్ షురూ.. ఇంతకీ లొకేషన్ ఎక్కడో తెలుసా..?

రీసెంట్‌గా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ప్యారడైజ్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అక్టోబర్ 22న నెట్‌ఫ్లిక్స్‌లో కూడా సందడి చేయబోతుంది. కాగా ఇక తన నెక్ట్స్ మూవీ బ్లడీ రోమియో పై ఫోకస్ షిఫ్ట్ చేశాడు నాని.

అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న షూటింగ్ టైం రానే వచ్చింది. ఫిలింనగర్ సర్కిల్ సమాచారం ప్రకారం దేశరాజధాని నగరం ఢిల్లీలో బ్లడీ రోమియో షూటింగ్ మొదలైంది. ఢిల్లీలో వారంపాటు ఈ తొలి షెడ్యూల్ కొనసాగనుందట. ఢిల్లీ షూటింగ్ తర్వాత నాని టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌కు పయనం కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే ఇంతకీ నానితో రొమాన్స్ చేయబోయే భామ ఎవరనేది ఇంకా సస్పెన్స్‌లోనే పెట్టేశారు మేకర్స్.. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. మేకర్స్ ఈ మూవీని 2027 వేసవి కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

జైలర్ 2 క్లైమాక్స్ షూట్‌లో తలైవా టీంతో మోహన్ బాబు

.. ట్రెండింగ్‌లో స్టిల్



తమిళసూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2) . నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్‌లో బ్లాక్ బాస్టర్ మూవీ జైలర్‌కు కొనసాగింపుగా తెరకెక్కిన పార్ట్ 2లో తలైవా ముత్తువేళ్ పాండ్యన్‌గా మరోసారి తనదైన మార్క్‌ను చూపిస్తూ వసూళ్ల వర్షం కురిపిస్తున్నాడు. జైలర్ 2లో కన్నడ స్టార్ యాక్టర్ శివరాజ్ కుమార్, మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్‌తోపాటు బాలీవుడ్ యాక్టర్ జాకీ ష్రాఫ్ కీలక పాత్రలో నటించారు.

తలైవా అండ్ ఈ స్టార్ యాక్టర్ల టీంను టాలీవుడ్ యాక్టర్ మోహన్ బాబు కలిశాడు. రజినీకాంత్, మోహన్ బాబు మంచి స్నేహితులని తెలిసిందే. జైలర్ 2 షూట్ లొకేషన్‌లో మోహన్ బాబు సందడి చేసిన స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. జైలర్ 2 క్లైమాక్స్ షూటింగ్ జరుగుతున్న లొకేషన్‌కు మోహన్ బాబు వెళ్లాడు. షూటింగ్ బ్రేక్ టైంలో రజినీకాంత్, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఎస్‌జే సూర్య, జాకీ ష్రాఫ్‌లతో కలిసి సరదాగా చిట్ చాట్ చేశాడు. లెజెండరీ యాక్టర్లంతా ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తున్న స్టిల్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.జైలర్ 2 విడుదలైన 4 రోజుల్లోనే వరల్డ్‌వైడ్‌గా రూ.425 కోట్లు రాబట్టి టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలుస్తోంది. బాక్సా ఫీస్ వద్ద స్ట్రాంగ్ ఓపెనింగ్ వీకెండ్‌గా నమోదు చేసిన జైలర్ 2 మరి రాబోయే రోజుల్లో ఇంకెన్ని రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.